# ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది:09.03.2025** **సమయం 13:10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. యం యల్ ఎ కోటా యం యల్ సి అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ఈ రోజు ప్రకటించే అవకాశం వుందని పార్టీ వర్గాలు తెలిపాయి.
2. యస్ యల్ బి సి సొరంగంలో గల్లంతైన వారి ఆనవాళ్ళను కేరళ జాగీలాలు గుర్తించినట్టు సహాయ బృందాల వర్గాలు తెలిపాయి.
3. తెలంగాణ ప్రజలకు ప్రదాని మోదీ ఇచ్చిన హామీలన్ని నేరవేరుస్తామని, కాని కాంగ్రెస్ ఇచ్చిన వాగ్ధానాలతో బిజెపికి సంబంధం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.
4. రాష్ట్రవ్యాప్తంగా నిన్న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 14 లక్షలకు పైగా కేసులు పరిష్కరించారు.

..................................

**కిషన్ రెడ్డి**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కేంద్రం పూర్తి చేయాలన్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని బి జె పి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని, కానీ సోనియా, రాహుల్, రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలతో బి జె పి కి ఎలాంటి సంబంధం లేదని ఆయన హైదరాబాద్ లో మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. ప్రాంతీయ వలయ రహదారికి అన్ని అనుమతులు వచ్చాక ఉత్తర భాగం భూమిపూజకు ప్రధాని మోదీ వస్తారని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో సుమారు 6 వేల 280 కోట్ల రూపాయల ఖర్చుతో, 285 కిలోమీటర్ల మేర నూతన జాతీయ రహదారులను పూర్తి చేశామని, పార్లమెంట్ సమావేశాల

తర్వాత వీటి ప్రారంభోత్సవానికి నితిన్ గడ్కరీ వస్తారని ఆయన చెప్పారు. ఎన్ హెచ్ -44లో భాగంగా 10 కిలోమీటర్ల మేర ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు 6 వరుసలతో ఎలివేటెడ్ కారిడార్ ను కేంద్రం నిర్మించిందని, హైదరాబాద్ అంబర్పేట చౌరస్తాలో ఫ్లైఓవర్ కూడా పూర్తి చేసిందని కిషన్ రెడ్డి వివరించారు. కోచ్ ఫ్యాక్టరీ తానే తెచ్చానని ముఖ్యమంత్రి రేవంత్ అంటున్నారని, కానీ ఆయన అధికారంలోకి రాకముందే వరంగల్లో ప్రధాని మోదీ కోచ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారని కేంద్రమంత్రి గుర్తుచేశారు. (DESK)

**జి ఎస్ టి**

త్వరలో జీఎస్టీ రేట్లను మరింతగా తగ్గిస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. దేశ అవసరాలకు తగ్గట్లుగా సవరణలు ఉండేలా చూస్తున్నామని తెలిపారు. దీంతో పాటు ట్యాక్స్ స్లాబ్లను హేతుబద్ధం చేస్తామని తెలిపారు. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ధరలు పెరగలేదని ఆమె పేర్కొన్నారు. పన్ను చెల్లించేవారికి ఉపశమనం కలిగించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

(DESK)

**సిరిసిల్ల- బైట్**

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో మొగిపురుగు లేదా కాండం తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలంగా ఉన్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు తెలిపారు. దీని నివారణ చర్యలపై ఆయన ఆకాశవాణి ప్రతినిధి లక్ష్మీనారాయణ తో మాట్లాడుతూ-

BYTE(PTC)

లోక్ అదాలత్

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిన్న జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో 18 వేల 953 కేసులు పరిష్కరించినట్లు జిల్లా జడ్జి ఏం.నాగరాజు తెలిపారు. సంగారెడ్డి జిల్లా కోర్ట్ ఆవరణలో

నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 14వేల 307 కేసులు పరిష్కారమైనట్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జి.భవాని చంద్ర తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లాలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో మొత్తం 7 వేల 402 కేసులు పరిష్కారం చేసినట్లు జిల్లా జడ్జి జస్టిస్ ఎంవి రమేష్ తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి పాపిరెడ్డి పర్యవేక్షణలో జాతీయ లోక్ అదలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఉదయం నుంచి సాయంత్రం వరకు 17 వేల 254 కేసులను పరిష్కరించారు. జాతీయ లోక్అదాలత్ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 12 వేల 508 కేసులు పరిష్కరించినట్టు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ తెలిపారు.

(PTC-NLG/SR/ASFB/MBNGR/RS)

**లీడ్ లోక్ అదాలత్**

రాష్ట్రవ్యాప్తంగా నిన్న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 14 లక్షలకు పైగా కేసులు పరిష్కారమయ్యాయి. వివిధ కోర్టుల్లో పెండింగ్ లో వున్న 7 లక్షలకు పైగా కేసులు, ప్రత్యామ్నాయ వివాద పరిష్కారంలో భాగంగా మరో 7 లక్షల కేసులు పరిష్కరించినట్లు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ సిహెచ్.పంచాక్షరీ తెలిపారు. వివిధ కేసుల పరిష్కార పరిహారంగా 911 కోట్ల రూపాయలను ప్రకటించినట్లు తెలిపారు. రాష్ట్ర హైకోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్ లో 165 కేసులు పరిష్కరించారు.

డెస్క్

**యాడ్ లోక్ అదాలత్**

మంచిర్యాల జిల్లాలో నిన్న జాతీయ లోక్ అదాలత్ ద్వారా 6 వేల 200 కేసులు పరిష్కరించారు. జనగాం జిల్లా కోర్టులో మొత్తం 5 వేల 461 కేసులు పరిష్కరించారు.

పిటిసి-మంచిర్యాల జనగాం

**తుమ్మల- నల్లగొండ**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ వేసవిలో తాగు, సాగునీరు, విద్యుత్ కు ఇబ్బందులు రాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి , నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా, అలాగే పంటలు ఎండిపోకుండా, ఉండేలా చూడాలని మంత్రి సూచించారు.

(PTC-NLG)

**హాల్ టిక్కెట్లు**

రాష్ట్రంలో ఈ నెల 21 నుంచి మొదలయ్యే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు అధికారిక వెబ్సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని విద్యాశాఖ తెలిపింది. www://bse.telangana.gov.in/ వెబ్ సైట్ ద్వారా విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు.

(PN)

**క్రికెట్**

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ తుది పోరుకు సమయం ఆసన్నమైంది. దుబాయ్ లో మధ్యాహ్నం రెండున్నర గంటలకు ప్రారంభమయ్యే ఫైనల్స్ లో భారత్ జట్టు న్యూజిలాండ్తో తలపడుతుంది. ఈ టోర్నీలో వరుసగా నాలుగు విజయాలతో భారత్ ఫైనల్ కి చేరగా భారత్ చేతిలో తప్ప అన్ని మ్యాచ్ల్లో గెలిచి న్యూజిలాండ్ తుదిపోరుకు సిద్ధమైంది. దాదాపు పాతికేళ్ల తర్వాత భారత్- న్యూజిలాండ్ జట్లు ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో తలపడుతున్నాయి. దేశవ్యాప్తంగా క్రీడాభిమానులు ఈ మ్యాచ్ కోసం ఉత్కంఠ గా ఎదురుచూస్తున్నారు. టీమ్ఇండియా గెలుపు కోసం కొన్ని చోట్ల ప్రత్యేక పూజలు కూడా చేస్తున్నారు. హైదరాబాద్ లోని మల్టీ ప్లెక్స్ ల్లోనూ, క్లబ్ ల్లోనూ క్రికెట్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాట్లు చేశారు.

(DESK)

**యం.యల్.సి**

యం.యల్.ఎ కోటా యం.యల్.సి అభ్యర్థులపై కాంగ్రెస్ పార్టీ సమాలోచనలు జరుపుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభ్యర్థుల ఎంపికపై చర్చించడానికి ఢిల్లీ వెళ్ళవలసి ఉన్నప్పటికీ ఆయన పర్యటన చివరి నిమిషంలో రద్దు అయినట్టు చెపుతున్నారు. ముఖ్యమంత్రితో పాటు ముఖ్య నేతలు హైదరాబాద్ నుంచే ఢిల్లీలోని ఎఐసిసి నేతృత్వంలో అభ్యర్థుల ఎంపిక పై చర్చిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఎన్నికలు జరిగే మొత్తం 5 యం యల్ సి స్థానాల్లో కాంగ్రెస్ కు ఉన్న బలాన్ని బట్టి 4 స్థానాలు దక్కే అవకాశం ఉంది. మరోవైపు సిపిఐ ఒక స్థానం కోసం పట్టుబడుతోంది. ఇటీవల కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్ర యం యల్ సి సిటింగ్ స్థానాన్ని కాంగ్రెస్ ఓడిపోయిన నేపథ్యంలో యం యల్ ఎ కోటా నుంచి అభ్యర్థుల ఎంపికపై పార్టీ ఆచితూచి వ్యవహరిస్తుంది. అభ్యర్థుల జాబితాను ఈ రాత్రికి ప్రకటించే అవకాశం ఉన్నది.

డెస్క్

**వాతావరణం**

రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతోంది. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు పెరిగాయి. రాత్రిపూట కూడా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటే అవకాశం వున్నదని, ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత మరింత అధికంగా వుంటుందని వాతావరణ కేంద్రం తెలిపింది.

డెస్క్

**యస్ యల్ బి సి**

నాగర్ కర్నూల్ జిల్లాలో యస్ యల్ బి సి సొరంగంలో గల్లంతైన వారిని గుర్తించటంలో కొంత పురోగతి లభించింది. ప్రమాదం జరిగిన 100 మీటర్ల దూరంలో డి-2 పాయింట్ వద్ద

మనుషుల ఆనవాళ్ళను కేరళ జాగీలాలు గుర్తించినట్టు సహాయ బృందాల వర్గాలు తెలిపాయి. ఆ ప్రాంతంలో సిబ్బంది జాగ్రత్తగా మట్టిని తొలగిస్తున్నారు. ఈ సాయంత్రానికి కొందరిని గుర్తించే అవకాశం వుందని చెబుతున్నారు. కాగా సొరంగంలోని మొత్తం 14 కిలోమీటర్లలో చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు సవాలుగా మారినట్టు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇవాళ్టి నుంచి రోబోటిక్స్ ను కూడా రంగంలోకి దింపుతున్నట్టు మంత్రి తెలిపారు.

డెస్క్

**సాయికుమార్**

భారత్ కల్చరల్ అకాడమీ, ఓం సాయితేజ ఆర్ట్స్, ఆదివాసీ సరిషత్ లు ఏటా సంయుక్తంగా ఇచ్చే కొమురం భీం జాతీయ పురస్కారానికి నటుడు సాయికుమార్ ఎంపిక అయినట్టు సెలక్షన్ కమిటీ ఛైర్మన్, ఐ ఎయస్ అధికారి పార్థసారధి తెలిపారు. ఈ నెల 23 న ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో సాయికుమార్ కు ఈ అవార్డును ప్రధానం చేస్తారు.

పిటిసి- ఆసిఫాబాద్

ఎనర్జీ అవార్డు

మంచిర్యాల జిల్లా, జైపూర్ లోని సింగరేణి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి ఎఫిసియంట్ మేనేజ్ మెంట్ ఆఫ్ ఫ్లై యాష్ అవార్డు లభించింది. నిన్న గోవాలో మెషీన్ ఎనర్జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్లాంట్ తరపున యం.ప్రభాకర్ రావు ఈ అవార్డును అందుకున్నారు.

పిటిసి-మంచిర్యాల